శ్రీ

శిశుతరగతి

కథలు.

శ్రీ త్రిపద్ధతి నన్నూరుంచి పిఠాపురం తాలూకా

వీరవరం స్కూలు మాష్టరు

శృంగారకవి వెంకట్రామయ్యచే

వ్రాయబడినవి.

మదరాసు.

టి. సి. యం. మొదలియార్ వలన

ప్రకటింపబడియె.

1909

వెల 1 అణా.

శిశుతరగతి కథలు.

ఆవు, పెద్దపులి.

ఒక అడవిలో ఒక పులి యుండెను. అది ఆఁకలిగొని తిరుగుచుండఁగా దానికొక ఆవు కనఁబడెను. అట్లు కనుపడఁగానే పులి తినఁగోరి ఆవుమీదఁ బడెను. అంతట ఆవు మనసులో భయపడెను గాని పులిచంపి తినక మానదని నిశ్చయపఱచుకొని యిట్లనియె. అయ్యా నేనుయీమధ్యనే యీనినాను. నాదూడ పాలకు ఏడ్చుచుండును. నేను వెళ్ళి పాలిచ్చి యిప్పుడేవచ్చెదను. స్వామి సాక్షి నామాటనమ్ముము. నాకు సెలవిమ్మనెను. ఆమాటలు పులి విని నమ్మి పోయిరమ్ము. అనిపంపెను. అంతట ఆవు పరుగెత్తుకొని పోయి దూడకు కడుపునిండ పాలిచ్చి తోటి పసువులకు దూడ నొప్పగించి పులివద్దకు వచ్చెను. అప్పుడు పులి ఆవుసత్యమునకు మిగుల సంతోషించి దానినిజంపక దయతో విడిచిపెట్టెను. ఆవు పులిని మెచ్చుకొనుచు యింటికిఁబోయెను.

సత్యమువలన మేలు కలుగును.

పాట — ఇఁదూస్త్రాని, ఆగ.

పులాగ పులికి మేత కానని పూటే ।
పరుచుచు నేడ్చు బిడ్డ । నా కిరింపుఁడీ
[illegible]వఁజాల గీని నెట్లు విడిచి పోగను
[illegible] నేయఁగూడ నెట్లు తాళి దసు
[illegible] [illegible] [illegible]డీ
[illegible] [illegible] [illegible]డీ

కాకి, నెమలి.

కాకి నెమలినిజూచి దానియందమునకు మెచ్చి, ఒకనాఁడు నెమలి యొక్క చటపట రాలిపడిపోయిన దానియీఁకలు ఏరి తెచ్చుకొని తనరెక్కలకు అంటించుకొని కులుకుచుండెను. నెమళ్ళు అది కని పట్టి యన్నా యీఁకలు ముక్కులతో ఊడఁబీకి తరిమివేసినవి. కాకియుం దానిరూపము మారిపోవుటనుజూచి తనలోఁ జేర్చుకొనలేదు(?) ఎంగిలి(?) చేరలేక కాకి చాలావిచారించెను.

తనకు లేని వేషములు వేయఁగూడదు.

పాట.

వేషముల జీవకోటి చేసెను ఈజగమంతా లోపలనే

1. కాకియన్ని చూసేను నెమ్మి చేరుగుమండెను ।
కాకి నాకితో నున్న । బాధకులోనైతి।
2. అన్న పక్షులందు లేక । యన్నినన్నెలాంటి పోతి।
తన్నురానిపోవుగాక । అన్నరూపు మాసిపోయె।

నక్క, కొంగ.

ఒక నక్క కొంగను ఎగతాళి చేయవలెనని తనయింటికి విందునకుఁ బిల్చెను. ఆ కొంగ రాఁగానే ఒకపళ్లెములో పాలు పోసి దానిముందుఁ బెట్టెను. కొంగ ఆపాలు త్రాగుటకు వీలులేక ముక్కుతో త్రాగలేక పోయెను. నక్క నాలుకతో చప్పరించెను. నక్క చేసిన మోసమునకు కొంగ మారుమాటలాడక మరునాఁడు నక్కను తన యింటికి విందునకు రమ్మనెను. నక్క ఒకనాఁడు కొంగయింటికి వచ్చెను. అప్పుడు కొంగ సన్నని మూతి కలిగి పొడవైన యొక కూజాలో చిన్న చిన్న చేపలు వేసి నక్కను తినుమనెను. నక్క తనమూతి కూజాలో పట్టనందున తినలేక సిగ్గుపడెను. కొంగ తన పొడవైన ముక్కుతో . .

[illegible]ని చేసుకొనను [illegible] [illegible].

ఇతరులను మోసము చేయువాండ్లు [illegible].

పాట.

ఎవి నేను చేసి నీకును । ఈపట్లరింక నేవి
చిన్నచిన్న చేపముక్క । లిన్నిగలవు తింటమున్న ।
సన్నగాను [illegible] । కన్నును నామాగాతివట [illegible] ।
౨. [illegible]మాన్న । [illegible] ।
భంగపడినట్లు నేను । భంగపాటునొందినాను । ఎవి

తోడేలు, మేకపిల్ల.

ఒక మేకపిల్ల [illegible] నీళ్లు త్రాగుటకు [illegible] అప్పుడే అక్కడికి తోడేలును వచ్చెను. అంతట తోడేలు మేకపిల్లను తినవలెనను కొని నేను త్రాగు చున్న నీళ్ళు [illegible] మురికి చేసెదవేమి యని బెదరించెను. నేను క్రింది వైపున త్రాగుచున్నాను. మీరు పైవైపున త్రాగుచున్నారు. నీళ్లు మీవైపునకు పోవని అని మేకపిల్ల చెప్పెను. అప్పుడు తోడేలు నీవు ఆరునెలలక్రిందట నన్ను తిట్టినావు. అని [illegible] నాయని. నేను పుట్టి ఆరు నెలలే. ఆరునెలలక్రిందట నేను ఎట్లు తిట్టగలను అని మేకపిల్ల చెప్పెను. నీవు కాకుంటే నీ తండ్రి గాని తల్లి గాని తిట్టియుండును అని దానిని చంపి తినిపోయెను.

దుష్టులు లేని నేరములు మోపి ఇతరులను [illegible] గరు.

పాట.

౧. ఎవి న్యాయము మేము న్యాయము । [illegible]
క్రింది వైపు నీళు త్రాగు । చండగాని కలది [illegible] ।
ముందు వైపు నిలుచు [illegible] । దండకీడ్చి [illegible] లేదా ॥

ధామిణిలో మూఁగ నెలల దానశైన నేనిప్పో ।
కాలుసెలలకిరింపటని । న్నయెుు యెుట్టుతిట్టియుంగ । నేషి ।

అత్యాశగల కుక్క.

ఒక కుక్క ఆఁకలి గొని తిరిగి తిరిగి ఒక మాంసపుము క్కను సంపాదింపఁగలిగెను. ఆముక్క మఱియొకకుక్కయైన లాగుకొని పోవునేమోయని భయపడి యింటికిపరుగెత్తుకొనివచ్చుచుండెను. దారిలో నొక వంకెన దాటవలసివచ్చెను. ఆనీళ్ళలో తననీడనుజూచి యింకొక కుక్కయనుకొని దానినోటనున్న మాంసమును తానుపుచ్చుకోవలెనని నీళ్ళలోనికి దుమికెను. అంతట నోటిలోని ముక్క నీళ్ళలోజారిపోయెను. కుక్కయును కనబడలేదు. అందువలన కుక్క ఆదినమంతయు తిండిలేక బాధపడినది.

తనకున్నదానితో తృప్తిజెందక ఉండవలెను. కాని అత్యాశపడరాదు.

పాట.

1. ఈనా యేలయ్యెను । నాయది । కీయాశ యేలయ్యెను ।
ఈయాశయేలయ్యె నీళ్లుండెనావాతిరి ।
2. ఇంకొక్క కుక్కని యీనీటిలోనుమికి ।
యింకింక నేవేళ జ్ఞానములేదాయె ।
3. ఉన్నదానితో తృప్తి । నొందక పైపచ్చు ।
అన్నికాదాలెనన్న । సన్నగి యుండెను ।

మామిడిపండు.

రాముల వారి తల్లి మరణకాలమందు మామిడిపండు లనని యున్నంత కొదవతో చెప్పెను. ఆయన పండ్లు తెప్పి ంచునంతలోనే ఆమె చచ్చిపోయెను. మాతల్లి కోరిక యట్లాప

లో చెప్పుచుండి పండితుల నడుమంగా వారు బంగారు పండ్లు చేయించి బ్రాహ్మణులకు శ్రాద్ధదినమున నిచ్చితిరేని ఆమె మనస్సునకు తృప్తికలుగు నని రాయలతోఁ జెప్పిరి. ఆప్రకార మే రాయలవారు చేయించిరి. ఆసంగతి తెనాలి రామలింగఁడు విని తనకొక్క తరుణమని తలంచుకొని బ్రాహ్మణులను తన యింటికిఁ బిల్చుకొనిపోయి గరిటెకాల్చి వాతలు పెట్టెను. వారు రాయల వద్దకుఁబోయి మొఱ్ఱ చేసిరి. రాయల వారు రామలింగని పిలిపించి యిదియేమని యడిగిరి. మాతల్లి వాతరోగముచే బాధపడి ఆబాధ నివారించుటకు వాతలు వేయుమన్నది. నేను వాతలు వేయకముందే ఆమె చచ్చినది. ఆమె ఆశను తృప్తిచేయుటకై ఇట్లు చేసితినని రామలింగఁడు చెప్పెను. ఆమాటలు విని రాయలవారు నవ్విరి.

పాట.

[illegible]

1. అరియేమొ రాజాని । అందరితోఁ బలికి ।
కసిగాకాల్చి ఒకపలంగా వాతలిడుట నిది।
2. మాతల్లి చేత । బతుకఁబోతి ।
ముద్దగాఁ గాల్చెను । రామలింగఁడిది।
వాతరోగముచే । నాతల్లిచావ
వరుజేసితిని । నేమనవచ్చు।

నక్క, ద్రాక్షపండు.

ఒక నక్క ఆకలిచేత మిక్కిలిబాధపడుచు వచ్చివచ్చి ఒక పండియున్న ద్రాక్షతోటను జూచెను. చూడఁగానే సంతోషమువచ్చి దగ్గరికిఁబోయి పండ్లు తినవలెనని పైకెగిరెను కాని [illegible] నాకీ పండ్లు అందినవికా

వు. అంతట కొడుకు పుట్టిపోయి యీపండ్లేల? ఇవి తిన్న గాకా్ర కాపండ్లు పులిసిపోవును. అని వానిని నిందించుచు తాను వచ్చిన దారినే పోయెను.

దక్కులు తమకు దొరకనివస్తువులను నిందింతురు.

పాట — ఇందుస్థాని ఆది.

1. ద్రాక్షపండు తీపటంచుఁ దలంపవచ్చునా ।
భక్షణంబు సేయవాడు । ఎనికి వచ్చునా ।

2. పైని తేనె పూచియున్ను । భ్రమపడుచుంటిని ।
లోనిసార మెఱుఁగ కుండఁ గోరుచుంటిని ।

3. ఎగురనెగుర నందకుండె । వగపయ్యెను ।
పొగులవలసి వచ్చెనింక । బుద్ధివచ్చెను ।

పిల్లి పాలు.

రాయలవారొకప్పుడు తనపట్టణములో నున్న యింటింటికి ఒక పిల్లిపిల్లను, దానికిపాలుపోసి పెంచుటకు ఒక ఆవును ఇచ్చి మేము తీసుకొని రమ్మన్నప్పుడీ పిల్లలను తెమ్మని చెప్పెను. అందఱును ఆవుపాలుపోసి పిల్లికూనను పెంచుచుండిరి. రామలింగఁడును తనపిల్లికూనకు వేడివేడిపాలు పెట్టెను. దానిమూతి కాలి అది మొదలు చల్లనిపాలు ముంగుంచినను త్రాగక దూరముగాఁ బోవుచుండెను. ఆపాలు అతఁడే సుఖముగా త్రాగుచుండెను. ఆఱునెలలయిన తర్వాత రాయలవారు పిల్లులన్నింటిని తెప్పించెను. ఆపిల్లిపిల్లలన్నిటిలోను రామలింగని పిల్లిపిల్ల చాలా చిక్కియున్నది. దీనికేమికారణ మని రాజు అడుగ, పాలు చూచిన మాత్రాన నది దూరముగా పోవుచున్నది. దానికి పాలిష్టములేదు. నేనేమిచేయునని యతఁడు చెప్పెను. ఆమాటలు విని రాయలవారు పిల్లికి పాలిష్టము ఉండదాయని;

గ్రోసపడి పాలు తెప్పించి ఆటిల్లిముంచిర పెట్టించెను. అదియు గ
ముగా పారిపోయినది. అప్పుడు రామలింగఁడు చేసిన కృతిము
...కని పెట్టినప్పుడే పాటను.

పాట — ఇందూస్థాని అరి.

1. పాలు ద్రావబోవ మూతి । గాలెనయ్యయ్యో ।
   ఏల నన్ను రాజ కీని । పాలని జేసెనయో॥
2. జాలిమాలి కేళిఁ బాల । పాలఁ బెట్టెనే ।
   కాలికొలఁది నోర యుండఁ । గానిపట్టెనే! ।
3. ఏలవాని రంగనున్న । నింతి రాగ గా ।
   పాలుపాలు నాలు కేరి । కరగ లేగ గా॥

రాజు, ఏడుచేపలు.

ఒక రాజునకు ఏడుగురు కొడుకులు. వారు ఏటికిఁ బోయి ఏడు చేపలు తెచ్చి యెండఁబెట్టిరి. అందులో ఒక చేప యెండినది కాదు. చేపా! చేపా! నీ వెందుకెండలేదే? గుబ్బ చాటువచ్చినది. గుబ్బా! గుబ్బా! ఎందుకు చాటువచ్చితివే? ఆవు మేసినది కాదు. ఆవా! ఆవా! ఎందుకు మేసినావు కావే? పశువులవాఁడు మేపినాఁడు కాఁడు. పశువులవాఁడా! పశువులవాఁడా! ఎందుకు మేపినావు కావురా? అవ్వ బువ్వ పెట్టలేదు. అవ్వా! అవ్వా! ఎందుకు బువ్వ పెట్టలేదే? పిల్లవాఁడు ఏడ్చుచున్నాఁడు. పిల్లవాఁడా! పిల్లవాఁడా! ఎందుకు ఏడ్చుచున్నావురా? చీమ కుట్టినది. చీమా! చీమా! ఎందుకు కుట్టినావే? నా కన్నములో వేలు పెట్టిన నేను కుట్టనా! అనెను.

పాట — బేహాగ్, ఏక.

చూడ యిదిగో చూడరా । ఏపుగల దిదొరికెరా ।
దాపునకును జేరరాగ । దరికి నెడ్చవాఁడరా
ఎంత హాంత కారిరా । ఎంత ఎంత పడనురా ।
చింత కొంతయెంత కన్ను । కొంత జేసి చూడగా॥

8. నీటమునింగి తేలెరా । అటుగాపోరా ।
కోటిగోడ నెగనుబట్టి । చేటువొందియుండెరా ।

పేరు మరచిన ఈఁగ.

ఒకయీఁగ తనపేరు మఱచి పోయి సింహద్వారపుదగ్గరకు వచ్చి నాపేరు చెప్పుమని యడిగెను. ఆమె నాకు తెలియదు నాదొరను నడుగుమనెను. అతఁడు నాకు తెలియదు. నా చేతి గొడ్డలిని నడుగుమనెను. ఆ గొడ్డలి నేను నఱికే మ్రాను నడుగుమనెను. ఆ మ్రాను తనపైనున్న పక్షుల నడుగుమనెను. ఆపక్షులు మేము త్రాగే నీళ్ళ నడుగుమనెను. నీళ్ళు మాలోనుండు చేపల నడుగుమనెను. ఆచేపలును మమ్ముఁ బట్టు పల్లెవాండ్ర నడుగుమనెను. ఆపల్లెవాండ్ర నడుగఁగా చేపలవండు వంటలక్క నడుగుమనిరి. వంటలక్క నడుగఁగా భోజనము చేయువాని నడుగుమన్నది. వాని నడుగఁగా నాకుఁ దెలియదు. నేనెక్కెడు గుఱ్ఱము నడుగుమనియెను. గుఱ్ఱము నడుగఁగా అది ఈ ఈ ఈ యని చెప్పెను. అప్పుడు తన పేరు ఈఁగ యని తెలిసి సంతోషించి యింటికిఁ బోయెను.

పాట.

ఏలాగు తెలియుగను । నా పేరు ।
ఏలామఱచిపోతి నెవరు నెఱుఁగరైరి ।

1. పెద్దమ్మనడిగితిని । దాని । కొడ్డనడిగితిని । గొడ్డలిన
2. కొమ్మలనడిగితిని । పైని । పిట్టలనడిగితిని । పొట్టలనడిగి

10754